# పూర్వరంగము.

## తృతీయప్రకరణము-అదే నదీతీరమున నడవి.

కానడిలో వృద్ధాంధులైన తాపసమిథునమును బ్రక్కన దశరథుఁడును
మూర్ఛిల్లియుందురు
యజ్ఞదత్తు శవము నందేయుండును.

తా — హా పుత్రా! హా తనయా! ఇట్లు మమ్ము బాసి పోఁగ దగునె మే మెక్కడనాఁడు నెటులఁ గనుగదా? మా కులదైవము నీవు మాకు లేకుండఁ జేసితే.

తా — స్త్రీ — తనూభవా! వృద్ధులము నంధులము నైన మమ్ము కానడిలో నుంచుకొని యీయాసమునకు మోయుచువచ్చితివే యింక మమ్మెవ్వరు రక్షించునారు?

తా — అయ్యో! మాకేల యీ పాడు దాహము గలిగెను? ఊఁచిన బోసనుఁడు మా ప్రాణముల కొడ్డంట్రఁ గొట్టినట్లాయెగా?

తా — స్త్రీ — తనూజా! నెలదినములు క్రిందట మాకిరువురకుఁ గలిగిన వ్యాధులవలననైనఁ జావమైతిమే. ఇది మా చేటకే కదా?

దశ —

**అనుబంధము 4**

మునివతంసమా! నా ప్రాణములన్నియు మీకేయర్పించుచున్నాను. ఈ పాపభారము సహింపఁజాల. ఇప్పుడే నాయంతము నొసర్పుఁడీ? ప్రార్థించెద.

తా — అయ్యో! మా ప్రాప్తియిట్లున్నది. నీవేమి చేయఁగలవు? నీశబ్దవేదులు మా ప్రాణవేధులుగా మా ముద్దుతనయుని హృదయవేదన మొనర్చునపుడు వాఁడాడిన కడమాట యింత వచింపుమా.

దశ — హా! దుఃఖము దుఃఖము తాపసవర్యా! నా క్రూరకృత్యమునకుఁదగిన దండనమొనర్చితిరేని మీ సుతుఁడాడిన మాట వచించెద

తా — ధరణీశా! మేమేమి తాప్తయొనర్తుము. ఆదైవమే యున్నాఁడు కరుణించి చెప్పుమా వాఁడేమనెను?

దశ — తాపసవర్యా! నను దండఁ జేయుటకు మీకు రెండే తెరవులు. శపించి నిగ్రహించుట యొకటి. లేదేని కరుణించి నా శుశ్రూష మీకొమరునిమారుగాఁ గైకొనుటయొకటి. ఈ రెండవభంగియే మీకిష్టమైన రాజ్యమంతయు సన్యసించి మీకొడుకునకు మారుగా మిమ్ము మనినంత కాలము మోసికొని తిరుగాడుచు నా పాపములోని లవమైనఁ బాపికొనుటకై —

ఇంతయైనను దీనియర్థము తెలియదుగదా? సంతోషమేమో, చింతయేమో తెలియకున్నది. నాఁటినుండి యీవృత్తాంతమే తెలియక పరితపింప శుద్ధ త్రయోదశినాఁడు వసిష్ఠులు వ్రాసినజాబు మొన్నపూర్ణిమనాఁడు వచ్చెనుగదా? దానిఁదిలకింతము. "రాముపట్టాభిషేకము నిల్చియున్నది. ఈజాబందినతోడనే యతిశీఘ్రముగ నీవు రావలయు. మనోవేగమున నీవువచ్చినను, నింకను నాలస్యమేయగు. ఇందు జరిగియుండు సందర్భము లెన్ని గ్రంథములు వ్రాసినను దీఱదు. అవి క్షేమవార్తలనుటయును, దుఃఖవార్తలనుటయును, నీచేనున్నది. ఈజాబు తెచ్చినవారి నేవృత్తాంతము నీవడుగ వలదు. నీవేమడిగినను మూకభావము వహించియుండ వలయునని వీరికి గట్టికట్టడ చేయఁబడినది. నీవింకను వచ్చువఱకు నిక్కడియుదంతము నీకుఁ దెలియ గూడదనియుఁ దెలిసినను బ్రయోజనములు కావనియు నిర్ణయింపఁబడియున్నది. ఈజాబువచ్చిన మూఁడవనాఁడు, తుదకు నాల్గవనాఁడు, నీవయోధ్యకుఁ జేరకున్న నీవు దశరథునిఁ జూడఁగలవనుట నిష్ఫలము. ఇది గురువు నాజ్ఞగా భావింపుము"

ఇందు శ్రీకారముగాని కుశలోదంతముగాని తుదకాశీర్వాదములైన వ్రాయలేదు. ఏమందును?

శత్రు — భరతా? ఎన్నిమార్గములో చింతించితిమి. ఏమైన దెలిసెనా? ఇదేమూరు సమీపించె. పోయిన నన్నియు విశదములగుఁగదా?

భర — శత్రుఘ్నా! ఎట్టియుత్పాతములు జరిగియున్నవియో తెలియకున్నదిగదా? మాజనకుని పాదములకు నమస్కరించి యతని గౌఁగిలింగనకు వడయువఱకు, శ్రీరామునిచరణములఁ దాఁకియతని దీవనలు వడయువఱకు, లక్ష్మణుని సౌభ్రాత్రవంతమునువడయువఱకు నాకూఱట కలుగదుగా? శత్రుఘ్నా! చూచితివే యీపురము పాడూరివలెనున్నది. ఈపౌరులంగంటివే. నన్నుఁజూచి కన్నీరునించి మోములావలఁ ద్రిప్పుకొని పోవుచున్నారు. నన్నిట్లేలమాచెదరు. నాకుఁ గళవళ మగుచున్నదిసుమా. ఈసంతాపమునకుఁ గారణము దశరథుఁడో రాముఁడో మఱియెవ్వరో యెఱుఁగఁగదా?

మ॥ పురివారల్ ననుఁగాంచి కన్నులను వాఃపూరంబు నిండంగ సో
దరయూర్వైపున మోముద్రిప్పి చనుచుండంబూహ చేయంగందు
స్తరమా తండ్రియొ రాముఁడో జననులో సౌమిత్రియో సీతయో
పరితాపంబునకుం గతంబు మఱియెవ్వారో యెఱుంగంగదే॥

## చతుర్థాజ్కము - ద్వితీయరంగము.

### కైకేయి యిల్లు.

[ప్ర: కైకేయి (దుఃఖమున)—మంధర.]

మంథర — కైకా! దుఃఖింపకుము. ఏమిచేసినను దశరథుని బడయఁగలవా? వయసు చెల్లినవారిఁ బెండ్లియాడిన కాంతలకంతయు రాఁదగిన గతియే నీకుఁగలిగెను. నీవేమి లోకమున కరుదా?

కైక — మంధరా! నీదుశ్చరితముగదా నన్నీగతికిఁదెచ్చెను. నేనింత తీవలె సౌఖ్యముగనే యుంటినే.

**అనుబాధము 41**

సీ॥ కలకాముపక్తిఁ గలిగించు నత్యంత
కలుషకృత్యం బాచూఁదలఁపనైతి
శోకార్తవిపినాళి లోకైకవీరుఁడౌ
సుకుమారుఁడే యుంచుఁజూడనైతి
పాపంబుఁ దలపోయు కాపాడు వరముల
కిది ఫలంబగునంచు నెన్ననైతి
నాథుండు సవతులం నాకాళ్లఁబడివేఁడ
నార్ద్రమానసమింత యరయనైతి
తే॥గీ॥ సవతియువసుతులకొన నత్యధమనైతి
ధవునిపాలిటికే బగదాయనైతి
విపులసంకటములఁగుందు విధవనైతి
మంధరా లోకనింద్యనై మనఁగనైతి॥

మంథ — నీకు వ్యసనసమువేళ గనుక నీవేమన్న నూరకుందును. ఓసమ్మా! నాదుశ్చరిత్రముననే నీవు చక్రవర్తిమాతవైయున్నది. నాదుశ్చరితమువలన నీకేమినొప్పవైనదే? నీపతి యింకఁగొన్ని దినములకైనఁ జచ్చియుండఁడో? రాముడాసుఁడై యుండఁదగఁడ నీపట్టి చక్రవర్తియవుటయుఁ, గొన్నిదినములకైనఁ జావనున్న నీపతి యిప్పుడే చచ్చుటయు సరిపోల్చి తులఁదూఁగఁజేయుము. ఏదియెక్కువగునో? అదియొట్టిపతియే?

సుమిత్ర } వైరులకైన నను వలపదీ దుఃఖము
కౌసల్య } ఏరీతిఁ దీర్చెద వో రాజశేఖర ౯

23. దశ—రాగము-కేదార రూపకతాళము.

నీరజముఖులారా వర॥ ॥ప॥

నేమించుకైన నే నెఱుంగ నిజ మీరక్కసి సాధించెను
కోపభూరి వైరము॥

కనికరమింతైన నను గనక వనితవరము లనియడిగెను

ఘనమగు పరితాపమడరెను మనఁజాలఁగద మనసులుప్పొంగ
కనలకుండిక ౧

24. కౌస—రాగము ఆనందభైరవి ఏకతాళము.

వర తమాలవేణిరో వాదానా

కుమారుఁ డయ్యెఁగన రావా ॥ప॥

బాలా వైరము లేలా కోపము-మేలా-నను దయఁజూచి

జాలా బాలుని వెలార్చకు హేలాగుణ జలా ॥చ॥

25. కౌస, దశ—రాగము-సురటి ఆదితాళము.

ననుఁ దలచి దయఁజూడవే సతీ

కొనకిదేలా యింత కోపము బూనఁగ ॥ప॥

కైక— ఇదితగు నేకను నారడిఘ్రి

మదిని నామాటింక మానఁగఁజాలనే

కౌస— బాలా వైర మేలా నేరమేమి పరమాదరణ వీడఁగ ౧

కైక— మేలీ మాటనాడే నేరమాయె నలఁతా పలదీ-పంకను

దశ— ఈరీతి మేరాచ కోరాఖీ వైరము ఇరవారఁగణి వు

భరమాయె తాళ ౨

సైక— ఇంతేల నా మీఁద-బంతంబు జూపఁగ
నెపఁబాయు లెడరా నే మిడుకంగ ॥ఇంతే॥ ౨

కాస— సన్నుతాంగి విన్నవించు చున్నదాన నన్నుఁ(దో)యు సరసము
తగునె సురచిరగతీ నీ కరుణవదలకే నిరతము ౩

సైక— మాటిమాటి కాటలాడే పాటిరాని మాటలేల మగువరో
యిదియుం బగయనఁదగునే సొగపులవగలే తగదిఁక ౩

దశ— నా మనవినిన వే కిసుకవలదే వనజనయనా మనసునను-గొన
కొసయిఁక నే మనదలఁచిననీ పనివిడవఁగదే పంతిరో ౪

సైక— నా కకటచనునే వెకలినవుల్ వికటమతినే సుకరముగనిక-
లములగునా టకరిచనలనిం దకు గుటిగొలుపక ప్రకటము ౪

కాస— సరసిజముఖిని భరతునిని పుడే ధరణిలిం పుమె వ్యాకులదనని-
చేతను శుభకర మతిసుఖ కరముగు నిరతము మదిమదిగను
గొని యెదమిఁక నరాళ శిరోజ కుమారు నరణ్య నివాస
విరోధ-మేల ౫

దశ— విలసితమతినై నెఱసినసతికీ తులువతనమునీ కలవడఁదగునే
చెలియరో నిజముగ మననిఁక బలుదయ విలసిల ననుసంబ్ర
దకుఁగఁ బనుపుము వలలి విచార మిఁకేల విలోల విలోచ
నలాళినశు ౫

సైక— కొమరు నకనినే నడిగినవరముల్ దుడుకుతనముగా నుడివెద
రకటా కొడుకును గొనియెద యడవులఁ బడియెద కడుమద
ముఁగగఁడుకొని మను డిఁక నెనదఁ గడించి వెడంగు
కడగి యడంచు టిదేల ॥ఇంతే॥ ౬

52. ధర— రాగము-త్యాగరు రూపకతాళము.

ఇదితగునె-రామా-ఇది
నీ పదదాసుని-బారదోలుట
విను కేటికినీ కితగు-నని మాపమునను మువ్వానుగు
కని బాలుడ-నవి పెకుడ వసుధాతల మేలుగాల ౧

53. రాగము— రాగము-నన్యాసి-రూపక తాళము.

జన కాత్మజ మీఅనాథుడ జను నేను నూరక ||ప||
వన భూమిని మాని నే-జను జేరగా నను
ఘన రాజ్య కాముడంచు-జను లెల్ల దిట్ట గే
మనసున ననుగనలకుమిక ౧

54. రాగము-కానడ ఆదితాళము.

కాప— పకిందితెనుమారక-భరతుని భక్తిని
కరుణించి చేయుమి మాకని-యును దాసుకోరికె
సామి— ఘనాక మీరు జేసెని-మనోభిలాష ము
వినంగ లోలుగనిని-తనూజ చేయవే ౨
పై— సూరి మిపిస్త తమ్ముడు-కోరిన కోరిక
దూరంబు సేయు బాడియె-శ్రీరామ సూనవే. ౩

55, రాగము-కాపి ఆటతాళము.

కాప —
పై —
సామి —
భ —
శ్రు —
ఊరకినిలోవమన నేతిర-నూరడింపు
సా రెకనుసి రాక యె-కోరు చుందు..మో రాఘవ

